31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం 08 ఏప్రిల్ 2026 | పేజీలు : 8


## మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- అవినీతి ఆరోపణలపై ఆకస్మిక తనిఖీలు
- సిబ్బంది ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఏసిబి అధికారులు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 7:** జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పలు విభాగాల్లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంపై వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. దాడుల సందర్భంగా కార్యాలయంలో ఉన్న సిబ్బంది ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. -2లో

## వీబీ-జీరామ్ జీ పథకంలో

# నిబంధనలు సడలించాలి

- ఉపాధి కూలీలకు పని కల్పించాలి
- వారంలో మూడు రోజులు నియోజకవర్గంలోనే ఉంటా
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 7 :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి తీసుకువచ్చిన వీబీ- జీరామ్ జీ 2025 చట్టం ఉపాధి కూలీల పాలిట శాపంగా మారిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీ- జీరామ్ జీ పథకం ఉపాధి కూలీల పాలిట శాపంగా మారిందని మంత్రి అన్నారు. కూలీ పనులకు వచ్చిన వారి హాజరు వేయడానికి ఐరిస్ పద్ధతిలో హాజరు నమోదు చేయడంతో చాలా మంది కూలీల పేర్లు నమోదు కావడం లేదని మంత్రి అన్నారు. ఫలితంగా ఉపాధి కూలీ కోసం వచ్చి తిరిగి వెళుతున్నారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కూలీల పేర్ల నమోదు విషయంలో నిబంధనలు సడలించి ఉపాధి కూలీలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యను రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మరో మారు వీబీ- జీరామ్ జీ చట్టంపై మరోమారు సమీక్షించి నిబంధనలో మార్పులు తీసుకురావాలని మంత్రి సూచించారు. మంత్రిగా తన మంత్రిత్వ శాఖల కోరకు వారంలో నాలుగు రోజులు హైదరాబాద్ లో పని చేస్తానని ధర్మపురి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలో వారంలో మూడు రోజులు అందుబాటులో ఉంటానని మంత్రి అడ్లూరి తెలిపారు. ప్రతి రోజు ఒక గ్రామంలో పర్యటించి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తానని మంత్రి తెలిపారు. శ్రీరాములపల్లి గ్రామంలో ఇళ్లపై నుంచి వెళుతున్న కరెంటు వైర్ల సమస్యకు పరిష్కారించామని మంత్రి తెలిపారు. 30 ఏళ్లుగా శ్రీరాములపల్లి -2లో

## గురుదేవోభవ!!

-విజయరమణా రావు గురుభక్తి -కరీంనగర్ లో కాంస్య విగ్రహం ఏర్పాటు

కట్టా నరేంద్రాచారి,సినియర్ జర్నలిస్ట్




పితృదేవోభవ: మాతృదేవోభవ: గురుదేవోభవ : వీరిని గౌరవించే వారికి అన్ని కలిసి వస్తాయని దేవుడు కూడా తోడుం టాడని భావిస్తుంటారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు గురుదేవోభవ : అంటూ తనకు రాజకీ య ఆశీస్సులు అందించిన గురువుకు ముద్దసాని దామోదర్ రెడ్డికి కాంస్య విగ్ర హాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రాజకీ యంగా ఓనమాలు నేర్పిన ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహాన్ని కరీంనగర్ లోని తీగల బ్రిడ్జి వద్ద గురువారం ఆవిష్కరించడానికి ఏర్పాటు జరుగుతు న్నాయి .ప్రభుత్వ విప్పుగా ఎంపికైన రెండుసార్లు శాసనసభ్యులుగా ఒకసారి జెడ్పిటిసిగా ఎన్నికయ్యారు .అయితే టిడి పి హవా కొనసాగుతున్న సమయంలో ముద్దసాని దామోదర్ రెడ్డి కరీంనగర్ టిడిపి జిల్లా అధ్యక్షుడిగా ,రాష్ట్ర మంత్రి వర్గంలో రెండుసార్లు ప్రాతినిధ్యం వహిం చిన సమయంలో విజయ రమణారావు ఓదెల మండలం నుండి టిడిపి లో చేరి కార్యకర్తగా నాయకుడిగా ఎదిగారు .ఆ తర్వాత విజయ రమణారావు సైతం టిడిపి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు .పెద్దపల్లి ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ఆయన కొద్ది కాలానికి దామోదర్ రెడ్డి కన్నుమూశారు .అప్పటినుండి ఆ కుటుం బానికి విధేయుడుగా ఉంటున్న విజయ రమణారావు ఇప్పుడు కరీంనగర్ ఉమ్మడి జిల్లా -2లో

## లోక్ అదాలత్ ద్వారా


# సత్వర న్యాయం జరుగుతుంది

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి అన్నారు. జిల్లాలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. మార్చి 28న నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్లో జిల్లా పరిధిలో మొత్తం 3034 కేసులు పరిష్కారం కాగా, ఈ విజయానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు బార్ అసోసియేషన్ ప్రతినిధులను మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి "రాజీ మార్గమే రాజమార్గం" అని అవగాహన కల్పించినందువల్లే ఈ స్థాయిలో కేసులు పరిష్కారం కావడం సాధ్యమైందన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా భారీ -2లో

## డంపింగ్ యార్డ్ రద్దు చేయాలంటూ ఎమ్మెల్యే దీక్ష



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఏప్రిల్ 7 :** హుజురాబాద్ మండలం సిర్సపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ జె ఏ సి చేపట్టిన ఆందోళనల్లో భాగంగా మంగళ వారం స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ ఒకరోజు దీక్ష చేసారు. ఉదయం పది గంటలకు అయన పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ శ్రేణులతో జె ఏ సి శిబిరానికి తరలి వచ్చారు. బి ఆర్ ఎస్ మహిళా నేతలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. నియోజకవర్గం నలుమూలాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు కౌశిక్ రెడ్డికి సంఘీభావం ప్రకటించారు. డంపింగ్ యార్డ్ రద్దు చేయాలంటూ.. నినాదాలతో హుజురాబాద్ మారు మోగింది. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కౌశిక్ రెడ్డి దీక్షకు హాజరయ్యారు.

**హుజురాబాద్ ను మరో జవహర్ నగర్ చేస్తారా? గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళతాం : మాజీ ఎంపీ వినోద్ కుమార్**

హుజురాబాద్ శివారు సిర్సపల్లి సమీపంలో డంపింగ్ యార్డు ను ప్రతిపాదించడం దారుణమని, ఇది కాలుష్యాన్ని వెదజల్లుతుంది, వెంటనే ప్రభుత్వం దీన్ని రద్దు చేయాలని లేకుంటే న్యాయ పోరాటం చేస్తామని, గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయిస్తామని మాజీ ఎంపీ బోయినపల్లి వింద్ కుమార్ అన్నారు. హైద్రాబాద్ -2లో

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం



**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 7 :** ధర్మపురి మండలంలోని రాజారం గ్రామ యువత వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేసి ఆదర్శంగా నిలిచారు. రాజారాం గ్రామానికి చెందిన జెల్ల కుమారస్వామి భార్య జమున క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో,వారిని ఆదుకోవడానికి రాజారం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ముందుకొచ్చారు.యూత్ సభ్యులు అంతా కలిసి 16,000 రూపాయలను చికిత్స నిమిత్తం ఆ కుటుంబానికి అందజేశారు. మరింత మంది ముందుకు వచ్చి వైద్య సహాయం కోసం ఆర్థికంగా సహాయం అందించాలని యూత్ సభ్యులు కోరారు. సర్పంచ్ జెల్లా బుచ్చన్న,జైన మాజీ సహకారసంఘం అధ్యక్షుడు సౌళ్ల నరేష్ యూత్సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి అడ్లూరి



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 7 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులను మంగళవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పరిశీలించారు.త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకు నేందుకు నిర్వాహకులతో చర్చించారు.ఆలయ ఆవరణ సరిహద్దులు నిర్ణయించేందుకు చర్యలు చేపట్టారు.గర్భగుడి, ఉప ఆలయాలు, తదితర పనుల నిర్మాణానికి గాను సంబంధిత ఇంజనీరింగ్ అధికారి,గురుస్వాములతో చర్చించారు.ఈ నేల 12 న కేరళ తాంత్రి గురుస్వామి ఆలయ నిర్మాణ పనులు పరిశీలించడానికి రానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు,స్థానిక నాయకులు, పలువురు పాల్గొన్నారు.

## నలందలో అలరించిన వీడ్కోలు వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** నలంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న బీఎస్సీ,బీకాం,బి బి ఏ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు స్థానిక ఆర్కె కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నలంద డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు, ప్రస్తుత నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ వంశీ, మేడిపల్లి మండలం గోవిందారం సర్పంచ్ ఉమా రాణిలు హాజరయ్యారు. తమ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో రాజకీయాల్లో ప్రవేశించి మొదటి ప్రయత్నంలోనే సర్పంచులుగా ఎన్నికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ,వారి స్ఫూర్తితో కళాశాల విద్యార్థులు,యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజాన్ని తమ కొత్త ఆలోచనలతో ముందుకు తీసుకెళ్ళి రాష్ట్రం అభివృద్ధికి తోడ్పాడాలని కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ తెలిపారు.విద్యార్థులు చేసిన నృత్యాలు,నాటికలు అలరించారు.

# డంపింగ్ యార్డ్ రద్దు చేయాలంటూ ఎమ్మెల్యే దీక్ష

**మొదటి పేజీ తరువాయి...**జవహర్ నగర్ లో డంపింగ్ యార్డుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అక్కడి పిల్లలు పాఠశాలకు కూడా వెళ్లడం లేదని అన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, ఇక్కడి విలువైన ప్రభుత్వ భూమిని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ను ప్రయివేటుకు కంపెనీకి అప్పగిస్తోందని ఆరోపించారు. ఈ ప్లాంట్ పేరుతొ కోట్లాది రూపాయల డబ్బు పొందేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాంకీ కంపెనీ జవహర్ నగర్ లో ఎందుకు కాలుష్యం రాకుండా ప్లాంట్ నడపడం లేదని ప్రశ్నించారు. హుజురాబాద్ ను మరో జవహర్ నగర్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు.

**కరీంనగర్, వరంగల్ చెత్త హుజురాబాద్లో వేస్తారా?**

హుజురాబాద్లో ప్రభుత్వం పెట్టే డంపింగ్ యార్డును వెంటనే రద్దు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేసారు. డంపింగ్ యార్డుతో పొలాలు కలుషితం అవుతాయని, ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రికి దండం పెట్టి చెప్తున్నా.. ఇక్కడ డంపింగ్ యార్డ్ వద్దు.. అని అయన అన్నారు. హుజురాబాద్ పోరాటాల అడ్డా.. రద్దు చేయకుంటే.. పోరాటం తీవ్రం చేస్తాం.. మొన్న ప్రజలు బంద్ విజయవంతం చేసారు అని అయన తెలిపారు. నాపై కోపం .ఉంటె. ఇక్కడ ఉరి తీయండి కానీ మా ప్రజలపై కక్ష్య తీర్చుకోవద్దు..అని ఆవేశంగా కౌశిక్ అన్నారు. బిజెపి నేతలు కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ హుజురాబాద్ రావాలి.. అందరం ఒకే వేదిక మీద కూర్చుందాం.. లక్ష మందితో ధర్నా చేద్దాం.. రాజకీయాలు వద్దు అయన పిలుపునిచ్చారు. డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలు వద్దు.. హుజురాబాద్ ప్రజల ప్రాణాలు ముద్దు అని అయన అన్నారు. ఈ సందర్భంగా కళాకారుల ఆట, పాత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కౌశిక్ రెడ్డితో పాటు దీక్షలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జె ఎ సి నేతలు పలకల ఈశ్వర్ రెడ్డి, వంగల హనుమంతు గౌడ్, పోలాడి రామారావు, బి ఆర్ ఎస్ నేతలు గందె రాధికా, కొలిపాక శ్రీనివాస్, ఎడవెల్లి కొండల్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, నలుబాల వేణుగోపాల్, బండ సింధూజ, కట్కూరి మల్లా రెడ్డి, వర్దినేని రవీందర్ రావు, ఇమ్రాన్, కేశిరెడ్డి లావణ్య, అజ్మత్, పూసల ప్రభావతి రెడ్డి, మనీషా ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**మొదటి పేజీ తరువాయి....** ఎలాంటి సమాచారాన్ని బయటకు పంపకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కార్యాలయంలోని పత్రాలు, ఫైళ్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. పట్టణంలో అనుమతుల మంజూరు, నిర్మాణాల అనుమతుల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణల పై ఏసీబీకి ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారుల పనితీరును సమగ్రంగా పరిశీలిస్తున్నారు. అక్రమాలపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు తెలిసింది. ఈ దాడులతో మున్సిపల్ కార్యాలయ సిబ్బందిలో కలకలం రేపింది.పట్టణ ప్రజలు మాత్రం ఈ చర్యలను స్వాగతిస్తూ, అవినీతి నిర్మూలనకు ఇది మొదటి అడుగు కావాలని అభిప్రాయపడుతున్నారు.

## వీబీ-బీరామ్ జీ పథకంలో నిబంధనలు సడలించాలి

**మొదటి పేజీ తరువాయి....** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను రెండు సంవత్సరాలలోనే పరిష్కరించినట్లు మంత్రి వివరించారు. గ్రామంలోని ఎస్సారె-స్పీ కాలువలో నిండిన పూడిక త్వరలోనే తొలగిస్తామని మంత్రి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు మంత్రి హామీ ఇచ్చారు.

## గురుదేవోభవ!!

**మొదటి పేజీ తరువాయి....** కేంద్రంలో దామోదర్ రెడ్డి నిలు వెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసి తన గురు వుకి రుణం తీర్చుకోవడానికి సన్నద్ధమ య్యారు .గురువారం జరిగే కార్యక్రమా నికి రాష్ట్రంలోని పలువురు మంత్రులను ఈ కార్యక్ర మానికి ఆహ్వానిస్తున్నారు.

## గోదావరి తీరాన్ని పరిశీలించిన అధికారులు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 7 :** రానున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా మండలంలోని గోదావరి తీర ప్రాంతాలను పుష్కర ఘాట్ల నిర్మాణం కోసం ఇంజనీరింగ్ చీఫ్ (జనరల్) ఐ అండ్ క్యాడ్ రమేష్ బాబు పరిశీలించారు. మం డలంలోని జైన,రాజారాం, దమ్మన్న పేట్,ధర్మపురి, గోదావరి తీర ప్రాంతాల్లో పరిశీలించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, ఈఈ సత్యనారాయణ, ఎస్ఈ రమేష్ డిఈ ధర్మకుమార్, పిఆర్ ఇంజనీరింగ్ కరీంనగర్ ఎస్ఈ గిరీష్ బాబు, తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, పిఆర్ ఈఈ లక్ష్మణ్ రావు, డిఈఈ గోపాల్, పిఆర్, నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది



**మొదటి పేజీ తరువాయి....**స్థాయిలో కేసులు పరిష్కరించడంలో సమన్వయంతో పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ, రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు జిల్లా జడ్జి నారాయణ, లీగల్ సెల్ సెక్రటరీ వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ, మేజిస్ట్రేట్లు లావణ్య, నికిషా, డిఎస్పి రఘు చందర్, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 75 వేల విరాళం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 07:** ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన సెస్ మాజీ డైరెక్టర్ కుంభాల మల్లారెడ్డి తన తండ్రి కుంభాల మల్లారెడ్డి జ్ఞాపకార్థం పదిర శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద తాగునీటి వసతి కల్పించడానికి మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 75 వేల విరాళం గౌడ సంఘం ప్రతినిధులకు మంగళవారం అందజేశారు. గౌడసంఘం వారు అడిగిన వెంటనే పదిర గ్రామ మాజీ సర్పంచ్ కుంబాల వజ్రమ్మ శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ దర్శనం చేసుకొని ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం గతంలో లక్ష రూపాయలు ఇచ్చారని గౌడ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డిని మాజీ సర్పంచ్ కుంభాల వజ్రమ్మలను గౌడ సంఘం ప్రతినిధులు శాలువాలతో సత్కరించారు.

# యుద్ధ ప్రకంపనలో గల్ఫ్ జిందగీ...!

## - ఎడారి దేశంలో భయం గుప్పెట్లో పనిచేస్తున్న తెలుగు ప్రవాసీలు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (07) :** ఉన్న ఊరు, కన్నవారిని విడిచి కుటుంబ ప్రయోజనం కోసం వలస నిమిత్తం గల్ఫ్‌దేశాలకు వెళ్లి చాలీచాలని వేదనతో ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తూ జీవనం పోసుకుంటూ కుటుంబాన్ని రక్షించుకోవాలనే సంకల్పంతో ఎందరో ప్రవాస భారతీయులు ఉన్నారు. చాలా చోట్ల పని దొరకక ఇంటికి రాలేక చేసినా లేక ఎడారి దేశంలో మృత్యువాత పడ్డ ఘటనలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇరాన్ పై యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్, బహ్రెయిన్, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లలో ఉన్న తెలంగాణ వలస కార్మికులు,విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇజ్రాయెల్లో బాంబుల దాడులు సాధారణమే కానీ ఈసారి పరిస్థితి తీవ్రంగా ఉందని వలస కార్మికులు వెల్లడించారు. కాగా, యూఏఈ,ఖతర్,ఇతర గల్ఫ్‌దేశాల్లో మాత్రం చాలా కాలం తరువాత తొలిసారి దాడులు జరుగుతుండటంతో వలస కార్మికులు తమ ప్రాణాలకు, ఉపాధికి ఎలాంటి ఇబ్బంది ఉంటుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధ నేపథ్యంలో ఇంటి వద్ద ఉన్న ప్రవాస భారతీయుల కుటుంబాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న తీవ్ర ఆందోళన ఉంది.ఇరాన్ అమెరికా,ఇజ్రాయెల్ దేశాలు దాడి చేయగా,ఇరాన్ కూడా ప్రతిదాడులు చేస్తున్న విషయం తెలిసిందే.ఇజ్రాయెల్,బహ్రెయిన్, ఖతర్,



యూఏఈలలో తెలంగాణ వలస కార్మికుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. టామ్ కామ్ తోపాటు ప్రైవేటు ఏజెన్సీల ద్వారా అనేక మంది వలస కార్మికులు ఇజ్రాయిల్‌కు వెళ్లివెళ్లి అక్కడ పనిచేస్తున్నారు.యుద్ధం నేపథ్యంలో వలస కార్మికులుబంకర్లకు చేరుకున్నారని ఇజ్రాయెల్లోని పలువురు తెలంగాణ వాసులు వెల్లడించారు.కాగా, బహ్రెయిన్లో సురక్షిత ప్రాంతాల జాబితాను అక్కడి ప్రభుత్వం వెల్లడించింది.జుబేర్ ప్రాంతంలో ఉన్న అమెరికన్ స్థావరాలపై శనివారం ఇరాన్ బాంబుల దాడి చేయడంతో పౌర నివాసాలపై కూడా ఆ ప్రభావం కనిపించింది. అక్కడి ప్రజలతో పాటు తెలంగాణ వలస కార్మికులు ఇళ్ల నుంచి బయటకు పరుగులెత్తారు. ఖతర్,యూఏఈ,కువైట్లలోను భారత విదేశాంగశాఖ వలస కార్మికుల రక్షణకు సూచనలు చేసింది.ఇజ్రాయెల్,ఇరాన్ దేశాల్లో ఉన్న తమ వారిని రక్షించాలని కార్మికుల కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

**భయం భయంగా గల్ఫ్ దేశాలు...**

యుద్ధం నేపథ్యంలో తెలుగు విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు .దుబాయ్,అబుదాబి,కువైట్,బహ్రెయిన్, ఖతార్లపై క్షిపణిదాడులు జరుగుతున్నట్లు వార్తలు రావడంతో విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. దుబాయ్ ఉన్న తెలుగువారిని క్షేమ సమాచారంను తమ పిల్లలను ఎప్పటి కప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. దుబాయ్ ,అబుదాబి,మస్కట్, దోహ కత్తర్,సౌదీ అరెబీయా,సార్జా,హలిన్, పుజిరా,అత్త ఫసల్ కీమా.అజ్మన్, ఇజ్రాయిల్,అర్మినియా,అమెరికా ,లండన్,బెహరాన్,కువైట్ తదితర దేశాలలో తెలంగాణ ప్రజలు పనులు చేస్తున్నరు.యుద్ధం నేపథ్యంలో పనులు భయాందోళనలతో చేస్తున్నామని ప్రవాస భారతీయులు ఆవేదన చెందుతున్నారు.

**భయాందోళనలతో పని చేస్తున్నాం**

**చాట్ల గణేష్ దుబాయ్**

ఇటీవల ఆరు నెలల క్రితం విజిట్ వీసాపైన దుబాయ్‌కి రావడం జరిగింది. పలు కంపెనీలో ఏసీ మెకానిక్ కోసం ఇంటర్వ్యూ ఇవ్వడం జరిగింది. కంపెనీలో వీసా పడలేదు.యుద్ధ వాతావరణంతో పనులు దొరకడం కష్టంగా ఉంది. భయాందోళనలతో రోజు వారి పని కోసం వెతుకుని మరి పనులు చేసుకుంటున్న.

**ఏక్షణం ఎం జరుగుతుందో తెలియటం లేదు**

**తులి స్వామి కోవైట్**

యుద్ధం నేపథ్యంలో కువైట్ లో చాలా దాడులు జరుగుతున్నయి. నేను చేసే సూపర్‌మార్కెట్ పక్కన ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు, ఆఫీసులో ఉన్నాయి.ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయాందోళన ఉంది. కుటుంబ అభివృద్ధి కోసం దేశం వచ్చి ఎలాంటి పని చెప్పినా చేస్తున్నాం.

**రోడ్డుపైన వాహనలలో తిరగాలంటే భయమేస్తుంది.**

**లోక సరేష్ మస్కట్**

యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో రోడ్ల పైన తిరగాలంటే భయంగా ఉంది. యుద్ధ ప్రభావంతో ఇక్కడ పనిచేసే వాళ్లం దినది గండంగా బతుకుతున్నాం. యుద్ధ విమానాలు చూస్తే భయంగా అనిపిస్తుంది.



## పాఠశాలలల్లో మధ్యాహ్న భోజనాలను పరిశీలించిన సర్పంచ్





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 07 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ నాగెల్లీ వెంకట్ రెడ్డి పాలకవర్గం సభ్యులందరూ కలిసి ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ పాఠశాల కస్తూర్బా గాంధి పాఠశాలల ల్లోని మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం పరిశీలించారు.సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి మధ్యాహ్న భోజనం మెనూలో ఎన్నో కొత్త కొత్త మార్పులు చేసి పోషకాహారాన్ని అందించటానికి కృషి చేస్తుందన్నారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు ప్రతిదినం రుచికరమైన మంచి పౌష్టిక ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని వారికి సూచించారు.మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ అనిల్ కుమార్,వార్డ్ సభ్యులు దేవేంద్ర,సురేష్, సత్తయ్య, మహిపాల్ రెడ్డి,రమేష్,పావని, శ్రావణి, పవన్ రెడ్డి కార్యదర్శి భూక్యా సంజీవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ మావో నేత మల్లా రాజిరెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు మల్లా రాజిరెడ్డిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కలిశారు. మంగళవారం రాజిరెడ్డి స్వగ్రామమైన మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాస్త్రులపల్లికి మొదటి సారి రాగా విషయం తెలుసుకున్న పుట్ట మధూకర్ అక్కడకు వెళ్లి ఆయనను పలకరించారు. 40ఏండ్లు అజ్ఞాత జీవితం గడిపిన ఆయనను కలిసి నాటి నేటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మధూకర్ ఆనాడు ఉద్యమంలో ఎదురైన సంఘటనలు, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల కోసం ఆనాడు అడవిబాట పట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపిన అనుభవాలను పుట్ట మధూకర్‌కు వివరించారు. సుమారు అరగంట పాటు ఆయనతో ముచ్చటించి నేటి పరిస్థితులపై తమ తమ అనుభవాలను పంచుకున్నారు.

## ఎవరీ దామోదర్ రెడ్డి.? ఆయన స్పెషల్ ఏమిటి.?

**చురకలు విలేఖరి,పెద్దపల్లి, ఏప్రిల్, 07 :** ముద్దసాని దామోదర్ రెడ్డి పేరు గుర్తొస్తే చాలు వైట్ అండ్ వైట్ డ్రెస్..ఆరు ఫీట్ల అందగాడు .హిప్పీ కటింగ్ హెయిర్ .వెంట కాన్వాయ్ ,ఉత్తర తెలంగాణ జిల్లాలో డామినేట్ మంత్రి .ఎన్టీఆర్ నుండి కమలాపురం కుర్రోడు అంటూ పిలుపు అందుకున్న నాయకుడు .1990తరం రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శం.ఆయన స్టైల్ డ్రెస్సింగ్ వేసుకోవాలని ఆరాటపడేవారు.అనుకరించే వారు చాలామంది ఉన్నారు .ఇప్పుడు ఆయన విగ్రహాన్ని కరీంనగర్ లోని తీగల బ్రిడ్జి వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారు.ప్రియ శిష్యులు విజయరమణారావుకు ఆయన గురువుపై అభిమానం చూపిస్తున్నారు..ఇలా గురువు ఋణం తీర్చుకుంటూ గురుదక్షిణ సమర్పిస్తున్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



**చురకలు విలేకరి,రాయికల్,ఏప్రిల్ 7 :** రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ శ్వేతల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చింతలూరు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు మంగళవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర వస్తువులు అందించిన జగదీశ్వర్,శ్వేత దంపతులను భానోత్ వనిత రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రావు, సుధాకర్,కళ్లెం శ్రీనివాస్,చింతకుంట సాయికుమార్, వాసరి రవి,ఇమ్మడి విజయ్ కుమార్,యాచమనేని కిరణ్ బాబు,పడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి,రాయికల్,ఏప్రిల్ 7 :** రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు ఘనంగా బోనాలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామిరెడ్డి,నాయకులుగోపి రాజారెడ్డి ,బత్తిని భూమయ్య, కొయ్యేడి మహిపాల్,మండ రమేష్,అనుమల్ల సత్యనారాయణ, మెక్కొండ రామిరెడ్డి,అంజయ్య,రాజేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగాల గోదావరి పుష్కర పనులకు ఇంజనీరింగ్ అధికారుల పరిశీలన

**చురకలు విలేకరి, వెల్గటూర్ ఏప్రిల్ 7 :** రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరితీరంలో అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ఇరిగేషన్ ఐ అండ్ కాడ సి ఈ రమేష్ బాబు ఆధ్వర్యం లో మంగళవారం సంబంధిత అధికారులు పరిశీలించారు. వెల్గటూర్ నుండి కోటిలింగాల వరకు రహదారి పనుల విస్తరణ, చేపట్టబోయే అభివృద్ధి పనులపై పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఈఈ సత్యనారాయణ, ఎస్ఈ రమేష్ డిఈ ధర్మకుమార్, పిఆర్ ఇంజనీ రింగ్ కరీంనగర్ ఎస్ఈ గిరీష్ బాబు, పిఆర్ ఈఈ లక్ష్మణ్ రావు,డిఈఈ గోపాల్, పిఆర్, నీటిపారుదల శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌కు 1.6కోట్లు నిధుల మంజూరు

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 7 :** ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటిలో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ మంగళవారం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి కోరారు. మార్కెట్ యార్డులో కావలసిన మౌళిక సదుపాయాల గురించి విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మార్కెటింగ్ శాఖా ద్వారా 160.00 లక్షలు నిధులను మార్కెట్ కమిటి పరిధిలోని దుబ్బాల గూడెం గ్రామంలో గల నాబార్డ్ గోదాము



చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం, మార్కెట్ యార్డు నందు చైర్మన్ ఛాంబర్, సి.సి వర్క్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ అందించారు. ఈ సందర్భంగా మంత్రిని మార్కెట్ కమిటి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, సభ్యులు మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరం సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖా తెలంగాణ ప్రభుత్వ, హైదరాబాదు 239.49 లక్షల నిర్దిష్ట లక్ష్యం ఇవ్వగా 382.46 లక్షలు మార్కెట్ ఫీజు వసూలు చేసి జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచినందుకు సందర్భంగా చైర్ పర్సన్, కార్యదర్శి,సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ మార్కెట్ కమిటీ సభ్యులు వాంకుడోత్ గీతాంజలి, కాసెట్టి రాజేష్, గంధం రాజయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగ్గాసాగర్ పీహెచ్సీ సిబ్బందికి సన్మానం

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,ఏప్రిల్ 7 :**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని మండలం లోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య - కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిని గ్రామ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గ్రామ ప్రజలకు చుట్టూ పక్క గ్రామాల ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న పీహెచ్సీ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ ఈ సందర్భంగా ఉత్తమ వైద్యురాలు గా డా.తాటిపర్తి శివాని అలాగే ఉత్తమ ఏఎన్ఎంగా ప్రియదర్శిని ను శాలువాతో సత్కరించి పురస్కారం అందజేశారు. అలాగే గ్రామాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేస్తూ కృషి చేస్తున్న ఆశా కార్యకర్తలకు కూడా అవార్డులు ప్రదానం చేశారు. అలాగే రంగారావు పేటకు చెందిన మమత,కొండ్రికర్ల గ్రామానికి చెందిన చిలువేరి రేఖకు ఉత్తమ ఆశాకార్యకర్తలుగా ఎంపిక య్యారు. ఆరోగ్య పరిరక్షణలో పీహెచ్సీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రభుత్వఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,వార్డు సభ్యులు రాజేశం,పీహెచ్సీ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# హమాలీల కూలీ రేట్లు పెంచాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** జగిత్యాల పట్టణంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు రేట్లు పెంచడంలో జాప్యం చేస్తున్న యజమానులు వెంటనే నిర్లక్ష్యాన్ని వీడి హమాలీల కూలీలు పెంచాలని ముఠా జట్టు హమాలీ మజ్దూర్ సంఘ నాయకులు కె.వి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని బైపాస్ వద్ద గల హమాలీ సంఘంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలో పనిచేస్తున్న తమకు బిహారి కార్మికులను లేదా ఇతర రాష్ట్ర కార్మికులను తీసుకొని వచ్చి పని చేస్తామని చెప్పడం భావ్యం కాదన్నారు. మన ఉద్యోగాలు మన తెలంగాణ అని తెచ్చుకున్న రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను తీసుకువచ్చి ఇక్కడి కార్మికుల పొట్టకొట్టడం సరికాదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న హమాలీలను నిర్లక్ష్యం చేయడం తగదని, వెంటనే అగ్రిమెంట్ ద్వారా రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలోభారతీయ మజ్దూర్ సంఘ నాయకులు సుధీర్ కుమార్, భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎదులాపురం సత్యనారాయణ, నాయకులు × కొమరయ్య, నగర అధ్యక్షుడు గంగారం, ప్రధాన కార్యదర్శి మారుతి, జిల్లా కోశాధికారి వీరేందర్, వీరయ్య, తోట హరీష్, జిల్లా అధ్యక్షులు మల్లేశం, కార్యదర్శి అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి స్పాట్

# మూల్యాంకన భత్యాలు పెంచాలి




**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 7 :** ఎస్ఎస్సి స్పాట్ మూల్యాంకన భత్యాలు పెంచాలని కోరుతూ సోమవారం జగిత్యాల జిల్లా ధరూర్‌లోని మౌంట్ కార్మెల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి స్పాట్ మూల్యాంకన కేంద్రం వద్ద టిటిజెఏసి యుఎస్పిస్ జాక్టో రాష్ట్ర శాఖల పిలుపుమేరకు ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 లో నిర్వహించిన ఎస్ఎస్సి మూల్యాంకనానికి సంబంధించిన రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని,అక్టోబర్ 2024 లో నిర్వహించిన కుల గణన సర్వే కు సంబంధించిన రెమ్యునరేషన్ తక్షణమే చెల్లించాలన్నారు.గత ఏడు సంవత్సరాలుగా ఎస్ఎస్‌సి స్పాట్ రెమ్యునరేషన్ పెంపు జరగలేదని,10వ తరగతి మూల్యాంకన బత్యం కనీసం 50 శాతం పెంచాలన్నారు. ఈ సంవత్సరంలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి స్పాట్ మూల్యాంకనానికి సంబంధించిన రెమ్యునరేషన్ కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాధికారి రాముకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బోయిని పెల్లి ఆనంద్ రావు, బైరం హరి కిరణ్, తిరుకోవెల్ శ్యాంసుందర్, యాల్ల అమర్నాథ్ రెడ్డి, గంగ నరసయ్య, తుంగూరి సురేష్, ఎన్నం రామరెడ్డి, బోగ రమేష్, భూమేష్,గుర్రం శ్రీనివాస్ గౌడ్, రామచంద్రం, గట్ల సంతోష్, జితేందర్ రెడ్డి, బన్న, విష్ణప్రసాద్, వేల్పుల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్యార్థులచే అవగాహన



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 7 :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ధరూర్ క్యాంప్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ విద్యార్థులు మంగళవారం ఆరోగ్యంపట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రథమ చికిత్స, పోషకాహారం, దురలవాట్ల వల్ల కలిగే అనర్థాలు,శరీర అవయవాల పట్ల అవగాహన, సీ పీ ఆర్ పైన అవగాహన,అమ్మాయిల ప్రత్యేక సమస్యల పై 27 అంశాల పట్ల పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ కాలేజీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాల్ల అమర్ నాథ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సాయం

**చురకలు విలేకరి,ధర్మపురి, ఏప్రిల్ 7 :** ధర్మపురి మండలం లోని గోవిందపల్లె గ్రామానికి చెందిన నిరు పేద వివాహానికి నెరేళ్ల గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కాసారపు బాలాగౌడ్ ఆర్థిక సహాయం అందించారు. గోవిందుపల్లె కు చెందిన తోట్ల రేణుక వివాహం జరగనుండగా పది వేల ఆర్థిక సహాయం అందించారు. రేణుక తల్లిదండ్రులు గతంలోనే మృతి చెందగా, ఇటీవల కాలంలో అన్నయ్య కూడా అనారోగ్యంతో మృతి చెందాడు. తోట్ల రేణుక వివాహం ఈ నెల 8న జరగనుండగా, మరింత మంది నిరు పేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని బలాగౌడ్ కోరారు.



# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**-శుభాకాంక్షలు తెలిపిన న్యాయమూర్తి యేగి జానకి**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 7 :** ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ధర్మపురి కోర్ట్ న్యాయమూర్తి యేగి జానకి హాజరయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా బందెల రమేష్, ప్రధాన కార్యదర్శిగా రామడుగు రాజేష్లు విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు గూడ జితేందర్ రెడ్డి, కస్తూరి శరత్ కుమార్ లు వెల్లడించారు. సోమవారం కోర్టు ఆవరణలో అధ్యక్షునిగా బందెల రమేష్, ప్రధాన కార్యదర్శిగా రామడుగు రాజేష్, ఉపాధ్యక్షులుగా మామిడాల శ్రీకాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీ గా ఒరగంటి చంద్రశేఖర్ లు మహిళ ప్రతినిధి గా కలమడుగు కీర్తి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన నూతన కార్యవర్గాన్ని న్యాయమూర్తి యేగి జానకి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సీనియర్ న్యాయవాదులు, ధర్మపురి న్యాయవాదులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**-మాదకద్రవ్యాలు,గంజాయి లాంటి పదార్థాలను కనిపెట్టే నార్కోటిక్ డాగ్స్‌చే తనిఖీలు**
**-సరైన పత్రాలు లేని 23ద్విచక్ర వాహనాలు,15 లీటర్ల మద్యం స్వాధీనం**
**-సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల ఏప్రిల్ 07 :** శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మంగళవారం రోజున ఉదయం సిరిసిల్ల పట్టణంలోని సిక్ వాడలో డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన పత్రాలు,నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్విర్ సింగ్ చందర్ సింగ్‌లపై కేసులు నమోదు చేసి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం (ావఅంవ శీట ావఎబతీఱఎ) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనేవిషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ,సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎవరైనా ప్రజాజీవనానికి భంగం కలిగించిన,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐలు శ్రీకాంత్, ఉపేందర్ ఆర్.ఎస్.ఐశ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు సమస్యను సిఎం దృష్టికి తీసుకువెళ్తా

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్‌కు హామీ ఇచ్చిన మంత్రి తుమ్మల**
**-మంత్రి తుమ్మలను కలిసిన డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, మున్సిపల్ పాలకవర్గం**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, ఏప్రిల్ 7 :** హుజురాబాద్ లో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ రద్దు అంశాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి,వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ హామీ ఇచ్చారు. మండలంలోని సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డ్ నిర్మాణంతో తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రజల ఆరోగ్యమే కాకుండా ఈ ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని హుజూరాబాద్ డంప్ యార్డ్ జేఏసీ నాయకులు,హుజూరాబాద్ మున్సిపల్ పాలకవర్గం మంగళవారం హైదరాబాద్ వెళ్లి సెక్రటేరియట్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కలిశారు. మంత్రికి డంపింగ్ యార్డు రద్దుపై వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గం డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారని ఆ విషయాన్ని మంత్రికి వివరించారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటుకు తరలించాలని,ఈ ప్రాంత భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని సానుకూల ప్రకటన చేయాలని జేఏసి నాయకులు కోరగా అయన సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే యువనేత ప్రణవ్ సమస్య తన దృష్టికి తీసుకు వచ్చాడని,తప్పకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి డంపింగ్ యార్డు రద్దుకు కృషిచేస్తానని మంత్రిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు,జేఏసీ నాయకులు వేల్పుల రత్నం,లక్ష్మణ మూర్తి,కొలిపాక సమ్మయ్య , పొడిశెట్టి వెంకట్రాజం, భీమోజు సదానందం, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కౌరు సుగుణాకర్ రెడ్డి, సర్పంచ్ పోల్సాని రామారావు,సందమల్ల పుణ్య బాబు, కేసరి మధుకర్ రావు, రాఘవ రెడ్డి, కాలిక్ హుస్సేన్, కోయల్కార్ భారతి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు తీర్చడమే మా కర్తవ్యం

**-సెస్ ఎఈ.పృథ్వీధర్ గౌడ్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 07 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మంగళవారం ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సమస్యలను సెస్ ఎఈ బుర్ర పృథ్వీధర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ పి డి సి ఎల్, ఎస్ సీ ఈ.బిక్షపతి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో సమస్యల పట్ల అవగాహన కల్పించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ స్తంభాలు లేనియెడల ఆ ప్రాంతంలోని వారు ఒక విద్యుత్ మీటర్ కు డబ్బులు కడితే అక్కడి వరకు




విద్యుత్తు లైన్‌ను సమకూరుస్తామన్నారు. ఈ డబ్బులు కట్టడం మీ సేవలో కట్టాలని అంతా ఆన్లైన్ విధానంలో ఉంటుందని అన్నారు. గ్రామంలో లో వోల్టేజి సమస్య తీర్చడానికి ఒక ట్రాన్స్ఫార్మర్ అవసరమని కొన్ని వార్డుల్లో విద్యుత్ స్తంభాలు అవసరమని నారాయణపూర్ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా. ఎస్ ఎస్ 15 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఆధునికరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ రమేష్.లైన్ మెన్ ప్రవీణ్ విద్యుత్ సిబ్బంది. నాయకులు గోగురి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సగరులకు భూమి కేటాయించాలని మంత్రి పొన్నంకి వినతి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 07 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో సగరుల కోసం భూమి కేటాయించాలని కోరుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర,జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర కోరారు. హైదరాబాద్ లోని పొన్నం ప్రభాకర్‌కు కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. మంత్రి పొన్నం స్పందిస్తూ కరీంనగర్ కలెక్టర్‌కు సిఫార్సు చేశారు. అనంతరం పొన్నం మాట్లాడుతూ సగరుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సగరుల సమస్యలు,వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన విషయాలపై మంత్రితో చర్చించారు.

# శ్రీరామ విద్యానికేతన్‌లో గ్రాడ్యుయేషన్ డే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 7 :** గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ లు ఘనంగా చేసుకోవడం జరిగింది. ప్రిప్రైమెరీ, ప్రైమరీ విద్యార్థులకు జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు మరియు ప్రిన్సిపల్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని చదువుల పట్ల విపరీతమైన శ్రద్ధ పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండాలని సూచనలిచ్చారు. అదేవిధంగా యూకేజీ పిల్లలు అలరించిన వివిధ కార్యక్రమాలు అబ్బురపరిచాయి. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉంటుందని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రిన్సిపల్ జ్యోతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# బల్మూర్ వెంకట్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 07 :** ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్ నీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి,అపరభద్రద్రి గా ప్రసిద్ధిగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం సందర్భంగా ఇవ్వబడిన తలంబ్రాలు,తీర్థ ప్రసాదాలు స్వామి వారి చిత్రపటం అందజేసిన కాంగ్రెస్ పార్టీ వీణవంక మాజీ మండల అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్ రెడ్డి,యువజన నాయకులు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, బాబాజీ, నాగరాజు, మడ్డి కిషోర్ లు శాలువాతో సన్మానించారు.

# ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన కలెక్టర్,ఎమ్మెల్యే



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 07 :** తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, నల్లగొండ గ్రామాల్లోగల ప్రభుత్వ స్థలాలను మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. అల్గునూరు గ్రామంలో 4 ఎకరాలు, నల్లగొండలో 2-10 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. నివేశన స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇప్పించడమే కాకుండా వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ సొంతికలను సాకారం చేయాలనే సంకల్పంతో ఈ స్థలాల పరిశీలన చేశారు. ఈ గ్రామాల్లో అనువైన ప్రదేశాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను నిరుపేదలకు ఇచ్చేందుకు వీలుగా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరగా, అసైన్ మెంట్ కమిటీ ఆమోదం మేరకు సత్వర చర్యలు తీసుకుంటామని, ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి అనుమతులు పొందేలా చూస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు ఎ.రమేష్ యాదవ్, గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మినారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి,చిందం కిష్టయ్య, పి.శ్రీకాంత్, నాగేందర్, తాళ్లపల్లి శ్రీనివాస్ రావు, నల్లగొండ సర్పంచ్ మారుతితోపాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**- సీపీ అంబర్ కిషోర్ ఝా**

**-పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష**

**-వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 7 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు,దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు,పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు. దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు. రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు,చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ మడత.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# బాల కార్మికత్వంను నిర్మూలించే బాధ్యత మన అందరిది

**-కమాన్‌పూర్ మండల ప్రత్యేక అధికారి పి ప్రవీణ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ , ఏప్రిల్ 07 :** బాల కార్మికత్వంలో నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందని కమాన్ పూర్ మండల ప్రత్యేక అధికారి పి ప్రవీణ్ కుమార్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో కమాన్ పూర్ మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికత్వం,బడి మానేసిన పిల్లలు, అనాథ పిల్లలు, బాలల అక్రమ రవాణా మరియు బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలలహక్కులను పరిరక్షించాలని సూచించారు. అదేవిధంగా కమాన్ పూర్ మండలాన్ని "బాలల స్నేహపూర్వ మండలం"గా అభివృద్ధి చేయడంలో అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల స్పెషల్ ఆఫీసర్ పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎంపీడీవో ఇన్‌చార్జ్ సౌమ్య, మంథని ప్రాజెక్ట్ సిడిపిఓపుష్పలత, ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు మండల వైద్యాధికారి డా.శ్రీచందన కమాన్‌పూర్ మండల గ్రామాల సర్పంచ్‌లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి , డి సి యు పి యూనిట్‌కు చెందిన శ్యామల, హరీష్ మరియు సతీష్ మండల సమైక్య అధ్యక్షురాలు శిరీష పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 7 :** కరీంనగర్లో మంగళవారం పలు 10వ తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. తిరుమల్‌నగర్‌లోని తెలంగాణ మైనారిటీ బాలికల స్కూలు 2 ,కోతి రాంపూర్‌లోని (సవరన్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విద్యార్థుల హాజరు అంశాలపైవిధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించిన సర్పంచ్



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 07 :** వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళ వారం గాజుల రామలక్ష్మి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ మండల కుమారస్వామి యాదవ్ పరామర్శించి మృతి గల కారణం అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు 2000 రూ ..ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెంట ఉప సర్పంచ్ రవీందర్,మాజీ ఉప సర్పంచ్ రెడ్డి శరత్ రెడ్డి,వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## బిజెపి తడాఖా చూపిస్తాం

**-డంపింగ్ యార్డ్ రద్దు చేయాల్సిందే**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 7 :** హుజూరాబాద్ మండలం సిరిసపల్లి శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలని లేకుంటే తడాఖా చూపిస్తామని, ప్రజలతో జేఏసీతో కలిసి నిరంతర పోరాటం చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఉదయం స్థానిక అంబేద్కర్ కూడలిలోని జేఏసీ దీక్షల వద్ద బిజెపి రిలే దీక్షల విరమణ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్లో డంపింగ్ యార్డ్ పేరిట బిజెపి అశాంతి సృష్టించిందని చిచ్చు రేపిందని ఆయన మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ తో కాలుష్యం వెలబడుతుందని, ప్రజలు నివసించే పరిస్థితి ఉండదని, పిల్లలు మహిళలు పంట పొలాలు అన్నింటికి ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు తూర్పాటి రాజు పారుపల్లి కొండల్ రెడ్డి, గుర్రాల నిర్మలారెడ్డి, రాముల కుమార్, గంగిశెట్టి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, ముప్పు మహేష్, సుమలత, తూర్పాటి లక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

**- వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల అక్షయ్‌కుమార్**

**చురకలు విలేకరి,బుగ్గారం / జగిత్యాల జిల్లా ఏప్రిల్ 7 :** అన్ని సదుపాయాలు ఉన్న బుగ్గారం మండల కేంద్రాన్ని కాదని కనీసం బస్సు సౌకర్యం, లేదా ప్యాసెంజర్ ఆటో సౌకర్యం వంటి రవాణా సదుపాయం కూడా లేని మారుమూల గ్రామం శెకల్ల రైతు వేదికలో వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించడం అంటే వార్డు మెంబర్లను అధికారులు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేయడమే అవుతుందని వార్డు మెంబర్ల ఫోరం



రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల అక్షయ్ కుమార్ అన్నారు.మంగళ వారం ఆయన శేఖల్ల రైతు వేదికలో జరుగుతున్న వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులను సందర్శించారు. పలువురు వార్డ్ సభ్యులతో ఆయన వ్యక్తిగతంగా కలిసి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వివాదా స్పదంగా మారిన బుగ్గారం మండల వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులపై ఆయన ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. మండల పంచాయతీ అధికారులకు ఎలాంటి దురుద్దేశం లేకపోతే వారు ఎందుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. బుగ్గారం మండల కేంద్రంలో కాకుండా శెకల్ల గ్రామంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడంలో అంతర్యం ఏమిటని ఆయన అధికారులను ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను విస్మరించిన మండల పంచాయతీ అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శిక్షణకు హాజరయ్యే వార్డు సభ్యులకు మండల పంచాయతీ అధికారులే రవాణా భత్యాలు చెల్లించాలని కోరారు.శిక్షణ తరగతుల నిర్వహణకు బుగ్గారం మండల కేంద్రంలో వసతులు సరిగ్గా లేవని అధికారులు బహిరంగంగా చెప్పడం వారి భాధ్యతా రాహిత్యం అన్నారు.బుగ్గారం మండల కేంద్రం అభివృద్ధి విషయంలో వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం ఉపాధ్యక్షులు మేకల అక్షయ్ కుమార్ సూచించారు.

# హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులుగా భీమర లక్ష్మణ్ ఎన్నిక..

**-ఇందుర్తిలో ఈనెల 26న జరిగే హిందూ సమ్మేళన**
**-నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు**

**చురకలు విలేఖరి/చిగురుమామిడి :** ఈనెల 26న ఆదివారం ఇందుర్తి గ్రామంలో నిర్వహించే సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హిందూ సమ్మేళనం విజయవంతం చేసేందుకు గ్రామంలో మంగళవారం కమిటీని ఏర్పాటు చేశారు.శ్రీహరి హర హిందూ సమ్మేలనసమితిగా ఈ కమిటీకి నామకరణం చేసినట్లు చెప్పారు.కమిటీ



అధ్యక్షులుగా భీమరలక్ష్మన్, ఉపాధ్యక్షులుగా దేవునూరు చంద్రయ్య,గట్టు ఎల్లయ్య, కోశాధికారిగా అచ్చ రవీందర్, కార్యదర్శిలుగా గునుకుల మధుసూదన్ రెడ్డి, నడిగొట్టు కిరణ్,ముంజ చంద్రయ్య,కూన సంతోష్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కంటే శ్రీనివాస్,సిద్దేంకి అనిల్ తదితరులను ఎన్నుకున్నట్లు భీమర లక్ష్మణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖండ ప్రముఖ్ ఆవుల కుమార్,జిల్లా సేవ ప్రముక్ మొగిలి సంపత్ లు మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత గురించి వివరించారు.దేశానికి ఆత్మ హిందూ ధర్మం,హిందూ సంస్కృతి,హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో నేటి పాలకులు ముందు కొనసాగుతున్నారనీ తెలిపారు.ఈ పరిస్థితుల్లో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను పరిష్కరించుకోవడానికి ఐక్యమత్యంతో ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి హిందువులో ఆత్మ విశ్వాసాన్ని,ఐకమత్యాన్ని నింపడం దేవాలయ వ్యవస్థ పటిష్టం చేయడం, సమాజంలో సామాజిక సమరతను నిర్మాణం చేయడం,కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం,స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం,జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలని ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని సమావేశంలో వెల్లడించారు.

## హరీష్ రావును అరెస్టు చేయడం సిగ్గుచేటు



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 07 :** పరిగి రైతుల సమస్యలను తెలుసుకుని వారికి మద్దతు తెలిపేందుకు బయలుదేరిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్‌రావు, పలువురు ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.మంగళవారం వారు మాట్లాడుతూ..రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో వారికి అండగా నిలబడాల్సిన ప్రభుత్వం,సమస్యలను లేవనెత్తే నాయకులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు.ప్రజల సమస్యలను వినిపించే హక్కును కూడా హరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి

**-ప్రజల మన్ననలు పొందాలి**
**-కలెక్టర్ చిత్రా మిశ్రా**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 7 :** వైద్య సిబ్బంది ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. మంగళ వారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లోని హుస్సేన్‌పురాలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (ముంతాజ్ ఖానా)ను మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు.ఈ సందర్భంగా హెల్త్ సెంటర్‌లో అందుతున్న వైద్య సేవలపై ఆమె సమీక్ష నిర్వహించారు. రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారు, మందులు అందుబాటులో ఉన్నాయా, ల్యాబ్ టెస్టులు ఎలా నిర్వహిస్తున్నారు, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు ఎలా చేస్తున్నారనే అంశాలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, వైద్య సేవల కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి సేవలపై అభిప్రాయాలు



తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది అత్యుత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల గౌరవాన్ని మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు వైద్యులను దేవుళ్లుగా భావిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది ఓర్పుతో సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, పీఓ ఎంహెచ్ఎన్ సనా, మెడికల్ ఆఫీసర్ ఇమ్రాన్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి తీరాన్ని పరిశీలించిన అధికారులు



**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 7 :** రానున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా మండలంలోని గోదావరి తీర ప్రాంతాలను పుష్కర ఘాట్ల నిర్మాణం కోసం ఇంజనీరింగ్ చీఫ్ (జనరల్)ఐ అండ్ క్యాడ్ రమేష్ బాబు పరిశీలించారు. మండలంలోని జైన,రాజారాం, దమ్మన్న పేట్,ధర్మపురి, గోదావరి తీర ప్రాంతాల్లో పరిశీలించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, ఈఈ సత్యనారాయణ, ఎస్ఈ రమేష్ డిఈ ధర్మకుమార్, పిఆర్ ఇంజనీరింగ్ కరీంనగర్ ఎస్ఈ గిరీష్ బాబు, తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, పిఆర్ ఈఈ లక్ష్మణ్ రావు, డిఈఈ గోపాల్, పిఆర్, నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి




**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 7 :** హైదరాబాద్ లోని రెవిన్యూ భవన్ కార్యాలయంలో టిజిఈజెఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జగిత్యాల జిల్లా జెఏసి చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జేఏసీ జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు మరియు డిప్యూటీ కన్వీనర్ ఊకంటి అమరేందర్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయుల, పెన్షనర్ల ప్రధాన సమస్యలైన నూతన పిఆర్‌సి అమలు, పెండింగ్ బిల్లుల మంజూరు,రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాల విడుదల,ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు,సిపియస్ రద్దు,పెండింగ్ డిఏల విడుదల, ఇతర సమస్యల గురించి కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర నాయకుల కు వివరించి, ప్రభుత్వం ద్వారా త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

## నలందలో అలరించిన వీడ్కోలు వేడుకలు




**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 7 :** నలంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న బీఎస్సీ,బీకాం,బిబిఏ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు స్థానిక ఆర్కె కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నలంద డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు, ప్రస్తుత నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ వంశీ, మేడిపల్లి మండలం గోవిందారం సర్పంచ్ ఉమా రాణిలు హాజరయ్యారు. తమ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో రాజకీయాల్లో ప్రవేశించి మొదటి ప్రయత్నంలోనే సర్పంచులుగా ఎన్నికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, వారి స్ఫూర్తితో కళాశాల విద్యార్థులు, యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజాన్ని తమ కొత్త ఆలోచనలతో ముందుకు తీసుకెళ్ళి రాష్ట్రం అభివృద్ధి కి తోడ్పాడాలని కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు అలరించారు.

పదిర హరిదాస్‌నగర్ గ్రామాల

# ఇసుక ట్రాక్టర్‌లకే ఆన్లైన్ అనుమతులు ఇవ్వాలి

**-ఇతర ట్రాక్టర్‌లను ఇసుక రీచ్‌లకు రానివ్వం.. అడ్డుకుంటాం**

**-తహసిల్దారుకు వినతిపత్రం అందజేసిన ట్రాక్టర్ యజమానులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 07 :** మైనింగ్ అధికారులు ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ నుండి హరిదాస్ నగర్ పదిర గ్రామాలకు చెందిన ఇసుక ట్రాక్టర్లకే ఆన్లైన్లో అనుమతులు ఇవ్వాలని లేకుంటే ఇతర ట్రాక్టర్లను రానివ్వబోమని అడ్డుకుంటామని ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాతకు పదిర హరిదాస్‌నగర్ గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానుల సంఘం అధ్యక్షులు రొడ్డ రామచంద్రం ఆధ్వర్యంలో ట్రాక్టర్ యజమానులు వినతి పత్రం సమర్పించారు. ఇసుక ట్రాక్టర్ల యజమానుల సంఘం అధ్యక్షులు రొడ్డ రామచంద్రం మాట్లాడుతూ పదిర హరిదాస్‌నగర్ గ్రామాలకు చెందిన మధ్యతరగతికి చెందిన 95మంది ట్రాక్టర్లను వివిధ బ్యాంకుల్లో తమ ఆస్తులను కుదువబెట్టిలోన్లు తీసుకోవడం జరిగిందని ఇప్పటికే అప్పువడ్డీలతో కట్టడం కష్టమవుతుందని అదేవిధంగా గ్రామానికి చెందిన కూలీలు కూడా ఉపాధి కోల్పోయే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అర్థం చేసుకుని పదిర హరిదాస్‌నగర్ గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులకే ఆన్లైన్లో అను మతులు ఇవ్వాలని లేకుంటే వేరే ట్రాక్టర్లు రీచ్‌కు వస్తే అడ్డుకుంటామని ట్రాక్టర్ యజమానులు హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** కమాన్‌పూర్ మండలంలోని నాగారం గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం ఆహ్వాన దేవతల కార్యక్రమం నిర్వహించారు. మూల హవన కార్యక్రమాలను వేద పండితుల మధ్య నిర్వహించారు. ఆహ్వాన దేవతల మూలమంత్ర హవనము మరియు ఆహ్వానదేవతల స్వపనము హవనములు,ధాన్యాధివాసము, పుష్పాది వాసము మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శేషం సురేష్ ఆధ్వర్యంలో మహిళలు భారీ ఎత్తున కుంకుమ పూజలను బొడ్రాయి ఏర్పాటు స్థలంలో నిర్వహించారు. అలాగే వేద పండితులు హోమాన్ని కలవడం జరిగింది. మరో రెండు రోజులపాటు ఈ శ్రీదేవి భూదేవి సహిత బొడ్రాయి గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవము మరియు పోచమ్మ కొలుపు నిర్వహిస్తారు. నాగారం రేపల్లెవాడ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. దూర ప్రాంతాల నుండి సైతం బంధువులు బొడ్రాయి కార్యక్రమానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనేగంటి కుమార్, ఉప సర్పంచ్ ఓడ్నాలశ్రీనివాస్ తో పాటు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# పోరండ్లలో విషాదం

**-గుండెపోటుతో తొమ్మిదేళ్ల బాలుడు మృతి**

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. 3వ తరగతి చదువుతున్న నిశాంత్ అనే 9 ఏళ్ల బాలుడు గుండెపోటుతో మృతి చెందాడు. వ్యవసాయ పొలం వద్దున్న శివాలయంలో అన్నదానం చేస్తుండగా నిషాంత్ ఒక్కసారి కుప్ప కూలి పోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలోనే నిషాంత్ తుదిశ్వాస విడిచాడు. కాగా చంద్రశేఖర్ జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. చంద్రశేఖర్ - నవిత దంపతులు తమ ఒక్కగానొక్క కొడుకు నిషాంత్ మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



# చిన్నారులకు బాలామృతం తినిపించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 7 :** చిన్నారులకు తప్పకుండా బాలామృతం తినిపించాలి అని కన్నాల సర్పంచ్ గుడిసె ఘట్టయ్య అన్నారు. మంథని మండలం కన్నాల గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా మంగళవారం అంగన్వాడీ సెంటర్లో చిన్నారుల తల్లిదండ్రులకు బాలమృతం మరియు కోడిగుడ్లు బలహీనంగా ఉన్న చిన్నారులకు బాలమృతం ప్లస్ ప్యాకెట్లను మంగళవారం రోజున గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి చిన్నారులను జీరో నుంచి ఐదు సంవత్సరాల వరకు ఇక్కడే ఉంచాలని ప్రభుత్వం ఇచ్చే పుడ్డు తినడం వల్ల చిన్నారులు బలంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామగిరి సంపత్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మధుకర్ అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆయాలు సునీత లింగమ్మ గ్రామస్తులు జంగిలి శ్రీనివాస్ ఉడుత శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జోష్ పెంచిన కౌశిక్

**-డంపింగ్ యార్డ్ అంశంతో మళ్లీ తెరమీదకు**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తూ..ఎప్పుడు వివాదాలకు సంచలనాలకు కేంద్ర బిందువుగా ఉన్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక డంపింగ్ యార్డ్ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. గత నెల చివరి వారంలో అసెంబ్లీ సమావేశాలు జరిగిన సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనను కౌశిక్ రెడ్డి బెదిరించారని ఆరోపించడం సంచలనం రేపింది. ఈ విషయంపై అధికార పార్టీ ముఖ్యమంత్రి మంత్రులు స్పందించి ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీ విచారణ ఆదేశిస్తున్నట్టు తెలిపారు. అంతకుముందు జనవరిలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పోలీసు అధికారులకు కౌశిక్ రెడ్డికి మధ్య వార్ జరిగింది. ఇదిలా ఉంటే తాజాగా డంపింగ్ యార్డ్ అంశాన్ని కౌశిక్ రెడ్డి తన పొలిటికల్ మైలేజీకి పూర్తిగా వినియోగించుకున్నారు. మొదట ఆయన జేఏసీ దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. తదనంతరం డంపింగ్‌యార్డ్ ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు .తర్వాతి రోజు బందుకు పిలుపునిచ్చారు. హుజురాబాద్ బంద్ సంపూర్ణంగా విజయవంతం అయింది. వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. తర్వాత తాజాగా మంగళవారం ఆయన స్వయంగా దీక్షలో కూర్చోవడం సంచలనం రేపింది. ఎమ్మెల్యే స్థాయిలో ఇప్పటివరకు హుజురాబాద్ లో ఒక్క సమస్య ఆత్మక అంశంపై ఎవరు కూడా నిరాహార దీక్ష చేయలేదు. కానీ కౌశిక్ రెడ్డి దీక్ష చేసి సంచలనం సృష్టించారు. మొదట దీన్ని పోలీసులు అడ్డుకుంటారని భావించారు. ఒకవేళ పోలీసులు అడ్డుకున్న ప్రతి అన్యాయంగా తాను ఎక్కడ ఉంటే అక్కడ దీక్ష చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. కానీ పోలీసులు సహకరించడంతో దీక్ష పూర్తిగా విజయవంతం అయింది. పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి కౌశిక్ రెడ్డి దీక్షకు సంఘీభావం ప్రకటించారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కూడా జేఏసీ దీక్ష శిబిరానికి వచ్చి కౌశిక్ రెడ్డికి సంఘీభావం తెలపడం గమనార్హం. డంపింగ్ యార్డ్ పై అందరికంటే ఎక్కువగా గళమెత్తిన నేతగా ఆయన ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు.

**కౌశిక్ పదునైన విమర్శలు..**

డంపింగ్ యార్డ్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పదునైన విమర్శలు చేస్తున్నారు. హుజురాబాద్ను వల్లకాడులా మారుస్తారా? ఇక్కడి పిల్లలు వికలాంగులు అవుతారు? ఇక్కడి కాలుష్యానికి భూముల ధరలు పడిపోతాయి.. రైతులు ఏం కావాలి? పశువులు పక్షులు నీళ్లు కూడా తాగలేని పరిస్థితి ఉంటుంది.. రేవంత్ రెడ్డి.. అవసరమైతే డంపింగ్ యార్డ్ ను నీ కొడంగల్లో పెట్టుకో.. అంటూ విమర్శలు చేశారు. బిజెపి నేత ఈటెల రాజేందర్ అంటే గిట్టని కౌశిక్ రెడ్డి తాను తగ్గి.. అఖిలపక్ష సమావేశానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ ఈటెల కూడా హాజరుకావాలని ఆహ్వానించడం గమనార్హం. జవహర్ నగర్ అంశాన్ని అక్కడి కాలుష్యాన్ని ఆయన ప్రస్తావిస్తున్నారు. తనపై కోపం ఉంటే తనను ఉరితీయాలని, తనపై తీర్చుకోవాలని,కానీ ప్రజలపై కాదని ఆయన చెప్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఈ అంశాన్ని తెర మీదకు వచ్చిందని, తమ ప్రభుత్వ హయాంలో ఇది జరగలేదని,వరంగల్ జిల్లా జరిగిన సభలో ముఖ్యమంత్రి దీన్ని స్పష్టంగా చెప్పారని,ఎందుకు సంబంధించిన అధికారిక పత్రాన్ని కౌశిక్ రెడ్డి తన ప్రెస్‌మీట్‌లో చూపెడుతున్నారు. ఇది రాజకీయరంగు పులుముకుంటుందని ముందే గ్రహించిన కౌశిక్ పదేపదే రాజకీయాలు అవసరం లేదు.. ఇది ప్రజల సమస్య అని చెప్తున్నారు. నిజానికి కౌశిక్ రెడ్డి డంపింగ్ యార్డ్ అంశంలో ఎంట్రీ ఇచ్చిన తర్వాతే రాజకీయ వాతావరణం వేడెక్కింది. జేఏసీ దీక్షలకు అందరూ సంఘీభావం ప్రకటిస్తున్నారు. ప్రభుత్వాన్ని,అధికార పార్టీ నేతలను కౌశిక్‌రెడ్డి ఇరకాటంలో పెట్టడంలో సక్సెస్ అయ్యారు. ఇప్పుడు కచ్చితంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాల్సిన పరిస్థితిని కౌశిక్ రెడ్డి సృష్టించారు. లేకుంటే ప్రజాక్షేత్రంలో అధికారపార్టీ బదనామ్ అయ్యే అవకాశం ఏర్పడింది. సమస్యను పరిష్కరించాల్సిన అధికార పార్టీ తప్పనిసరి పరిస్థితుల్లో జేఏసీ శిబిరానికి వచ్చి సంఘీభావం తెలపాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానిక పార్టీనేత వొడితల ప్రణవ్ కూడా ప్రభుత్వ సలహాదారు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి,మంత్రులను కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి చేసే పరిస్థితి తీసుకు వస్తున్నారు. మునిసిపల్ కార్యవర్గాన్ని వెంటబెట్టుకొని మంగళవారం హైదరాబాద్ సెక్రటేరియట్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కాకపోతే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీపై భవిష్యత్తులోనూ ప్రభావం పడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఐక్య కార్యాచరణ సమితితో పాటు మిగతా ప్రధాన పక్షాలైన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ను ఈ అంశంలో టార్గెట్ చేసి నిలదీసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పుడు వివాదాల్లో ఉండే కౌశిక్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన ప్రధాన అంశమైన డంపింగ్ యార్డ్ అంశాన్ని తన మైలేజీ పెంచుకునేందుకు అనుకూలంగా మార్చుకున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. విమర్శకులు కూడా డంపింగ్ యార్డ్ విషయంలో ఆయన వ్యవహరించిన తీరును ప్రశంసిస్తున్నారు.